RNI TITLE CODE: 16425 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము. జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంపుటి - 01 సంచిక - 222 పేజీలు - 04 వెల - 05/- ఎడిటర్ : సి యం శ్రీనివాస్ గురువారం 4 ఏప్రిల్ 2024

# చంద్రబాబు మనిషా.. శాడిస్టా..?



ఆంధ్ర ప్రగతి అమరావతి ఏప్రిల్ 03:
పథకం ప్రకారమే చంద్రబాబు పెన్షన్ల పంపిణీని అడ్డుకున్నారని సీఎం జగన్ ఆరోపించారు.ఒకటో తేదీన సూర్యుడు ఉదయించముందే వాలంటీర్లు వచ్చి పెన్షన్లు అందించేవారని, అవ్వాతాతలను బాధపెడుతున్న చంద్రబాబు మనిషా..లేదా శాడిస్టా అని విమర్శించారు. 'ప్రతి నెలా ఒకటో తేదినే.. సూర్యుడు ఉదయించకముందే వాలంటీర్లు పెన్షన్ ఇచ్చేవారు.నిమ్మగడ్డతో కుట్రలు చేయించి పింఛన్ల పంపిణీని అడ్డుకున్నారు. చంద్రబాబు అనే చంద్రముఖిని పెట్టెలో దాచి జాగ్రత్త పడాల్సిన సమయం వచ్చింది' అని ఆయన పేర్కొన్నారు.ఇవాళ ఆయన పూతలపట్టు బహిరంగ సభలో మాట్లాడుతూ, చంద్రబాబులాంటి వ్యక్తికి ఓటు వేయడం ధర్మమేనా? అంటూ ప్రశ్నించారు.పథకం ప్రకారం ఈసీకి తన మనిషి నిమ్మగడ్డతో లేఖ రాయించి వాలంటీర్ల వ్యవస్థను అడ్డుకున్నారు. జగన్ వస్తేనే మళ్లీ వాలంటీర్లు వస్తారు.. ప్రతి పథకం మీ ఇంటికే వస్తుంది అని హామీ ఇచ్చారు.

# వైసీపీని ఓడించి బంగాళాఖాతంలో కలపడానికి ప్రజల సిద్ధంగా ఉన్నారు..!

**ఆంధ్ర ప్రగతి మదనపల్లె ఏప్రిల్ 03:**
సీఎం జగన్ మదనపల్లె సభలో తనను పశుపతి అనడంపై చంద్రబాబు ప్రజాగళం సభలో కౌంటర్ ఇచ్చారు. ఆ మాట విని నవ్వుకున్నానని తెలిపారు.తనను పశుపతి అనడం పట్ల తానేమీ ఆశ్చర్యపోలేదని, పశుపతి అంటే ప్రపంచాన్ని శివుడు అని వివరించారు. అందుకే తాను శివ అవతారం ఎత్తాను అని చంద్రబాబు పేర్కొన్నారు. "నన్ను పశు పతి అనడాన్ని అంగీకరిస్తున్నా... ప్రపంచాన్ని రక్షించడానికి ఆ శివుడు విషాన్ని కూడా గొంతులో పెట్టుకున్నాడు. ఐదేళ్లుగా మీరు చూస్తున్నారు... నన్ను అనేక మాటలు అన్నారు, మిత్రుడు పవన్ కల్యాణ్ ను అడుగడుగునా ఇబ్బందులు పెట్టారు. అవన్నీ భరించాను, ఎన్నో అవమానాలు పడ్డాను. కానీ ఒకే పట్టుదల, ఒకే ఆలోచన... మళ్లీ తెలుగుజాతిని కాపాడుకోవాలి. ప్రజలను చైతన్యపరిచేందుకు తాను ప్రజాగళం చేపడితే, ప్రజల్లో కనిపిస్తున్న ఉత్సాహం చూసి నేనే చైతన్యవంతుడ్ని అవుతున్నా" అని చంద్రబాబు పేర్కొన్నారు. ఇప్పుడు రాష్ట్రంలో ఎక్కడ చూసినా అరాచకాలు జరుగుతున్నాయని, కబ్జాలు, దాడులు, హత్యలు, అక్రమ అరెస్టులతో ఏపీలో అస్తవ్యస్తంగా మారిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రం



మళ్లీ నిలబడాలి, రాష్ట్రానికి పూర్వ వైభవం రావాలన్న ఉద్దేశంతో మేం ముగ్గురం కలిసి మీ ముందుకు వచ్చాం అని చంద్రబాబు పొత్తుల గురించి మాట్లాడారు. ఈ ఎన్నికల్లో కూటమిదే గెలుపు అని, నూటికి నూరు శాతం మనమే గెలుస్తున్నాం అని ధీమా వ్యక్తం చేశారు. వైసీపీని ఓడించి బంగాళాఖాతంలో కలపడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని చంద్రబాబు వ్యాఖ్యానించారు. మద్యపాన నిషేధం చేసిన తర్వాతే ఓటు అడుగుతానని చెప్పావు. కానీ జనాలను మోసం చేశావు. నాణ్యత లేని బ్రాండ్లు తీసుకువచ్చి ప్రజల ప్రాణాలతో ఆడుకుంటున్నావు. రూ.60 క్వార్టర్ బాటిల్ ఇవాళ రూ.200 పలుకుతోంది. రూ.140 ఎవరి జేబులోకి పోతోంది? మద్యం తయారుచేసేది వీళ్లే, సరఫరా చేసేది వీళ్లే, అమ్మేది వీళ్లే, డబ్బులు కూడా వీళ్లకే. మళ్లా మద్య నిషేధం అని చెప్పి ఓట్లు పొందాలనే కుట్ర రాజకీయం కూడా వీళ్లదే. ఐదేళ్ల తర్వాత జనాల్లోకి వస్తున్నాడు. మొన్నటిదాకా ఆకాశంలో ఈయన వస్తే కింద ఉన్న చెట్లు కొట్టేసేవారు. మోసపూరితమైన మాటలు చెబుతూ, అది చేస్తా, ఇది చేస్తా అంటున్నాడు. ప్రజలు అతడ్ని అడుగడుగునా నిలదీయాలి. మద్యపాన నిషేధం తర్వాతే ఓటు అడుగుతానని చెప్పారు... చేశారా? అని మీరు అడగాలి. ఇప్పుడు రాష్ట్రంలో గంజాయి వచ్చింది. ఎక్కడ చూసినా గంజాయే. కొత్తగా విశాఖ పోర్టుకు 25 వేల కిలోల డ్రగ్స్ వచ్చాయి. వైసీపీ నేతలు మీ పిల్లల భవిష్యత్తును నాశనం చేస్తున్నారని మండిపడ్డారు.

మిగతా 4లో

# ఈనెల 5న వైఎస్ షర్మిల బస్సు యాత్ర ప్రారంభం.!



ఆంధ్ర ప్రగతి అమరావతి ఏప్రిల్ 03: ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల కడప నుండి ఎంపీగా పోటీ చేస్తున్న సంగతి తెలిసిందే. చాలా కాలంగా షర్మిల కడప ఎంపీగా పోటీ చేస్తారని ప్రచారం ఉన్నపటికీ ఇటీవలే కాంగ్రెస్ అధిష్టానం ఆమెకు కడప ఎంపీ టికెట్ ఖరారు చేసింది.ఈ నేపథ్యంలో షర్మిల ప్రచారానికి రెడీ అవుతున్నారు. ఈ నెల 5వ తేదీ నుంచి బస్సు యాత్ర ద్వారా ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించనున్నారు షర్మిల. కడప జిల్లా వ్యాప్తంగా 8రోజుల పాటు షర్మిల బస్సు యాత్ర సాగనుంది. ఈ మేరకు షర్మిల బస్సు యాత్ర షెడ్యూల్ రిలీజ్ చేసింది కాంగ్రెస్ పార్టీ. కడప జిల్లాలోని అన్ని మండలాల ప్రజలతో కలిసే విధంగా ఈ షెడ్యూల్ రెడీ చేసినట్లు తెలుస్తోంది. 5వ కాశీనాయన, కలసపాడు, పోరుమామిళ్ల, బి. కోడూరు, గోపవరంలో బస్సు యాత్ర ద్వారా ఎన్నికల ప్రచారం ప్రారంభించనుంది షర్మిల. ఆ తర్వాత 6వ తేదీన బద్వేల్, అట్లూరు, కడపలో బస్సు యాత్ర సాగనుంది .7వ తేదీ దువ్వూరు, చాపాడు, ఖాజీపేట, మైదుకూరు, బి. మఠం, 8వ తేదీ కమలాపురం, వల్లూరు చెన్నూరు, చింతకొమ్మదిన్నె, పెండ్లిమర్రి, వీరపునాయిని పల్లిలో షర్మిల ప్రచార యాత్ర సాగుతుంది. ఆ తర్వాత 10వ తేదీ చక్రాయపేట, వేంపల్లి, వేముల, పులివెందుల, సింహాద్రిపురం, లింగాల,11వ తేదీన తొండూరు, ఎర్రగుంట్ల, కొండాపురం, ముద్దనూరు, మైలవరం మీదుగా 12వ తేదీన జమ్మలమడుగు, పెద్దముడియం, ప్రొద్దుటూరు రాజుపాలెం చేరుకొని షర్మిల కడప జిల్లా బస్సు యాత్ర ముగియనుంది. కాగా, ఇప్పటికే జగన్ మీద ఘాటైన విమర్శలు గుప్పిస్తున్న షర్మిల ఈ ప్రచారంలో భాగంగా ఏ రేంజ్ లో విమర్శల దాడి చేస్తుందోనన్న ఆసక్తి నెలకొంది.

# ఇండియా టీవీ సర్వే ప్రకారం ఏపీలో జనంచూపు ఎటువైపు..?



ఆంధ్ర ప్రగతి అమరావతి ఏప్రిల్ 03: ప్రైవేట్ ప్రోగ్రాం బాగుంది ఏపీలో త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికలపై ఇప్పటికే పలు సర్వేలు, ఒపీనియన్ పోల్స్ ఫలితాలు వెలువడ్డాయి. ఇందులో కొన్ని అధికార వైసీపీకి మొగ్గ చూపగా..మరికొన్ని విపక్ష ఎన్డీయే కూటమికి జై కొట్టాయి. ఈ నేపథ్యంలో తాజాగా జాతీయ మీడియా ఛానల్ ఇండియా టీవీ తాజాగా నిర్వహించిన ఒపీనియన్ పోల్ ఫలితాలు కూడా వెలువడ్డాయి. ఇందులో ఏపీలో ఓటర్లు ఈసారి ఎన్నికల్లో ఎటు మొగ్గ చూపుతున్నారనేది తమ అంచనా వెల్లడించింది.ఏపీలో జరిగే లోక్ సభ ఎన్నికల్లో ప్రజల నాడి ఎటువైపు ఉందనే అంశంపై ఇండియా టీవీ-సీఎన్ఎక్స్ ఒపీనియన్ పోల్ నిర్వహించింది. వీటి ఫలితాలను తాజాగా విడుదల చేసింది. ఇందులో ఏపీలోని 25 ఎంపీ సీట్లలో అధికార వైసీపీ కేవలం 10 సీట్లు మాత్రమే దక్కించుకోబోతున్నట్లు తేలింది. ప్రస్తుతం 22 ఎంపీ సీట్లు కలిగి ఉన్న వైసీపీ వచ్చే ఎన్నికల్లో మాత్రం ఏకంగా 12 సీట్లు కోల్పోయి 10 సీట్లకు పరిమితం కాబోతున్నట్లు ఇండియా టీవీ తెలిపింది.
మరోవైపు వైసీపీకి వ్యతిరేకంగా ఏర్పడిన ఎన్డీయే కూటమికి మాత్రం ఇండియా టీవీ ఒపీనియన్ పోల్ స్పష్టమైన ఆధిక్యాన్ని కట్టబెట్టింది. అయితే క్లీన్ స్వీప్ చేసే పరిస్థితులు మాత్రం లేవని తేలిపోయింది. ఈసారి లోక్ సభ ఎన్నికల్లో ఎన్డీయే కూటమిలోని టీడీపీకి 12 ఎంపీ సీట్లు వస్తాయని, అలాగే బీజేపీ 3 సీట్లు గెల్చుకుంటుందని ఇండియా టీవీ ఒపీనియన్ పోల్ తెలిపింది. ఇదే కూటమిలోని జనసేన కూడా రెండు సీట్లలో పోటి చేస్తున్నా ఒక్క సీటు కూడా గెలిచే అవకాశం ఉన్నట్లు ఈ పోల్ ఫలితాలు పేర్కొనలేదు. ఈ లెక్కను అసెంబ్లీ ఫలితాలకు వర్తింపచేస్తే టీడీపీ 12 ఎంపీ సీట్లలో అంటే దాదాపు 84 సీట్లలో ఆధిక్యంలో ఉన్నట్లు వెల్లడైంది. అలాగే బీజేపీ 3 సీట్లలో అంటే 21 సీట్లలో ఆధిక్యం అందుకోవచ్చు. కానీ బీజేపీ కేవలం 10 సీట్లలోనే పోటీ చేస్తోంది కాబట్టి మిగతా స్థానాల్లో ఈ ఓటింగ్ కూటమిలో ఇతర పార్టీలకు పడొచ్చు. అలాగే వైసీపీ 10 ఎంపీ సీట్లు సాధిస్తే 70 సీట్ల వరకూ వచ్చే అవకాశాలు ఉన్నాయి.

# ఏపీ రాజకీయాలపై నటుడు నరేష్ సంచలన వ్యాఖ్యలు.

ఆంధ్ర ప్రగతి అమరావతి ఏప్రిల్ 03:
ఏపీలో రాజకీయం రాజుకుంటోంది. ఏపీలో ఎన్నికల వేడి వేసవి వేడిని బీట్ చేస్తోంది. ఏపీ సీఎం జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలోని అధికార వైఎస్సార్‌సీపీ, మాజీ సీఎం చంద్ర బాబు నాయుడు నేతృత్వంలోని ప్రతిపక్ష టీడీపీ ఈ ఎన్నికల్లో గెలిచేందుకు హెూరాహెూరీగా పోరాడుతున్నాయి.సీఎం జగన్ నేతృత్వంలో వైఎస్సార్సీపీ ఒంటరి పోరు సాగిస్తుండగా, టీడీపీకి చెందిన చంద్ర బాబు నాయుడు, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ , ప్రధాని మోదీ బీజేపీతో పొత్తు పెట్టుకున్నారు. ఈ మధ్య జగన్ సోదరి వైఎస్.షర్మిల కాంగ్రెస్ లో చేరి తన సోదరుడు జగన్‌పై పోటీ పడుతున్నారు.




మిగతా 4లో

# ఏపీలాో తీవ్ర విషాదం...

## పెన్షన్ కోసం వెళ్లి వృద్ధుల మృతి..!

ఆంధ్ర ప్రగతి పెనమలూరు ఏప్రిల్ 03:. అవ్వాతాతలు, వికలాంగులు, ఒంటరి మహిళలను ఆదుకోవడం కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతి నెల పింఛన్ ఇస్తోన్న సంగతి తెలిసిందే. మిగతా రాష్ట్రాల్లో మాదిరి కాకుండా ఏపీలో వాలంటీర్లు స్వయంగా ఇంటికి వచ్చి పింఛన్ అందజేస్తారు. ప్రతి నెల ఫస్ట్ తారీఖున వాలంటీర్లు వచ్చి పింఛన్ అందజేసేవారు. కానీ తాజాగా టీడీపీ చేసిన కుట్ర కారణంగా వాలంటీర్ల ద్వారా పింఛన్ పంపిణీ చేయవద్దంటూ ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఫలితంగా వృద్ధులు, వికలాంగులు పింఛన్ తీసుకోవడం కోసం సచివాలయాల వద్ద పడిగాపులు కాస్తున్నారు.



మిగతా 4లో

# పెండింగ్ లో ఉన్న ఫార్మ్ - 6 దరఖాస్తులను క్లియర్ చేస్తున్నాం

**-గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డా.కె.శ్రీనివాసులు సమావేశం**

ఆంధ్ర ప్రగతి నంద్యాల,ఏప్రిల్ 03:
సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ప్రక్రియకు సంబంధించి ఈ నెల 4వ తేదీన ఈవీఎం ల మొదటి రాండమైజేషన్ నిర్వహిస్తామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా.కె.శ్రీనివాసులు రాజకీయ పార్టీ ప్రతినిధులతో అన్నారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్ లో ఎన్నికల నిర్వహణ, ఓట్ల లెక్కింపు కేంద్రాల నిర్ణయంపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ తరఫున సయ్యద్ రియాజ్ భాష, తెలుగుదేశం పార్టీ ప్రతినిదులు శివరామ్ రెడ్డి, వై వి రమణ, బిజెపి పార్టీ తరఫున నాగ శివ సాయి, వైయస్సార్సీపి తరఫున అనిల్ అమృత రాజు, సిపిఐ(ఎం) పార్టీ తరఫున పూల నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా.కె.శ్రీనివాసులు మాట్లాడుతూ జిల్లాలో మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ పటిష్టంగా అమలు చేస్తున్నామన్నారు. పోలింగ్ ప్రక్రియకు సంబంధించి ఈ నెల 4వ తేదీన ఈవీఎం ల మొదటి



రాండమైజేషన్ నిర్వహిస్తామన్నారు. ఓట్ల లెక్కింపు కేంద్రాలకు సంబంధిచి ఆర్జీఎం ఇంజనీరింగ్ కాలేజీని గుర్తించామని రాజకీయ పార్టీ ప్రతినిధుల అభిప్రాయాల మేరకు సంబంధిత ప్రతిపాదనలను ఎన్నికల కమిషన్ కు సమర్పిస్తామన్నారు. హోమ్ ఓటింగ్ కు సంబంధించి పోలింగ్ కేంద్రానికి రాలేని, మంచానికే పరిమితమైన వారికి హోమ్ ఓటింగ్ కల్పించడం జరుగుతోందని, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా హోం ఓటింగ్ పై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు.

ఓటర్ల జాబితాకు సంబంధించి ఫార్మ్ -6 దరఖాస్తులు 1068, షిఫ్టింగ్ కు సంబంధించి ఏడు దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని వీటిని వెంటనే క్లియర్ చేయాల్సిందిగా సంబంధిత రిటర్నింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. సీ-విజిల్ యాప్ ద్వారా వచ్చిన 101 ఫిర్యాదులను 100 నిమిషాలలోపు పరిష్కరించడం జరిగిందని తెలిపారు. సువిధ యాప్ ద్వారా అనుమతుల కోసం 370 దరఖాస్తులు వచ్చాయని వీటిలో 290 అనుమతులు మంజూరు చేసామని, 30 దరఖాస్తులను తిరస్కరించామని పెండింగ్లో ఉన్న వాటిని క్లియర్ చేస్తామన్నారు. జిల్లా వ్యాప్తంగా సీజర్ మేనేజ్మెంట్ సిస్టమ్ ను పటిష్టంగా అమలు చేస్తున్నామన్నారు. బార్, మద్యం షాపులు రాత్రులు అధిక సమయం ఉంటున్నాయని... నియంత్రించాల్సిందిగా రాజకీయ పార్టీ ప్రతినిధులు కలెక్టర్ ను కోరారు. ఇందుకు సంబంధించి ఎక్సైజ్ శాఖ నోటీసులు జారీ చేసేలా చర్యలు తీసుకుంటామని దీంతోపాటు 30% అధికంగా విక్రయాలు జరిగితే నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వివరించారు.

# వైసీపీ పాలనలో అభివృద్ధి నిల్ పబ్లిసిటీ ఫుల్.

**-అధికారంలో వచ్చిన వెంటనే వార్డు సమస్యలపై దృష్టి పెట్టి పరిష్కరిస్తాం**
**- నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 03:
నంద్యాల టౌన్ 9 వ వార్డు మాజీ కౌన్సిలర్ బి కరిముల్లా ఆహ్వానం మేరకు వారి ఇంటికి వెళ్లి వారిని కలవడం జరిగిందని టిడిపి పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే వార్డు సమస్యలపై దృష్టి పెట్టి వాటిని వెంటనే పరిష్కరిస్తామని మాజీ మంత్రివర్యులు నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ.. వైఎస్ఆర్సిపి పాలనలో అభివృద్ధి నిల్ పబ్లిసిటీ ఫుల్ అని ఏ ఒక్క పని చేయకుండా అది చేశాం ఇది చేశామని గొప్పలు చెప్పుకుంటూ సగం సగం రోడ్లు సగం సగం కాలువలు వేసుకుంటూ రిబ్బన్ కటింగ్ చేసుకుంటున్నారని, ఈ వ్యవస్థకు స్వస్తి పలికి 2024 లో తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకొని వచ్చిన వెంటనే వార్డు సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి వాటిని పరిష్కరిస్తామన్నారు. మే 13వ తేదీ జరిగే ఎలక్షన్లలో రెండు ఓట్లు తెలుగుదేశం పార్టీకి ఎంపీకి ఒకటి ఎమ్మెల్యే కు ఒకటి వేసి కూటమి నాయకులను అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఏవిఆర్ ప్రసాద్ , అజ్మీర్ , మిద్దె ఉసేని మహమ్మద్ గౌస్ , బోయ రామకృష్ణ , మాజీ కౌన్సిలర్ దేవరపాటి రవి , బొంతల వీధి హుస్సేన్, విశ్వం తదితరులు పాల్గొన్నారు.ద

# 17 సంవత్సరలు అన్ని పదవులు అనుభవించి నంద్యాల కు ఫరూక్ చేసింది శూన్యం

**- వైసీపీ అభ్యర్థి ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 02:**
శిల్పా సహకార్ ద్వారా పేదప్రజాలకు 10% శాతం డిస్కౌంట్ ఇస్తుంటే టీడీపీ నాయకులు కడుపు మంటతో వాటిపై కూడా కేసులు వేశారు.నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని 30 వార్డు ఎమ్మెస్ నగర్ నందు వార్డు కౌన్సిలర్ లక్ష్మీదేవి వార్డు ఇంచార్జ్ రామచంద్రుడు ఆధ్వర్యంలో వైసీపీ అభ్యర్థి ఎమ్మెల్యే శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ముందుగా ఎమ్మెల్యే శిల్పా



రవిచంద్ర కిషోర్ రెడ్డికి వార్డు ప్రజలు ఘన స్వాగతం పలికారు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి అందించిన ఘనత జగన్మోహన్ రెడ్డిది అందుకే ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే విధంగా పరిపాలన అందించారు నంద్యాల



నియోజకవర్గం అభివృద్ధి జరిగిందంటే అది శిల్పా కుటుంబం లోనే జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దృశ్యకళల డైరెక్టర్ సునీత అమృతరాజ్ రాష్ట్ర ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ శశికళ రెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ లు గంగిశెట్టి శ్రీధర్ పంషావలి వాటి వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు పాల్గొన్నారు.

# అక్కడ అంతా గోప్యం..

**విచారణ పేరుతో కార్యాలయానికి తాళం.**




ఆంధ్ర ప్రగతి మహానంది,ఏప్రిల్03: .అక్కడ అంతా గోప్యం.. విచారణ పేరుతో కార్యాలయానికి తాళం. ఇది అటవీశాఖ నిర్వాహకం. మంగళవారం అటవీశాఖ అధికారులు అక్రమంగా తరలిస్తున్న అటవీ సంపదను వెంబడించి విశ్వాసనీయ సమాచారం మేరకు దాడులు నిర్వహించి కలప తో పాటు ఒక బులోరా వాహనాన్ని కూడా స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. మహానంది మండలం నుండి వెంబడించిన ఆ వాహనం నంద్యాల సమీపంలో పట్టుకున్నామని ఆ వాహనాన్ని మరియు అందులో ఉన్న అటవీ సంపదను మండలంలోని గాజులపల్లె రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న అటవీశాఖ డిపోకు తరలించినట్లు పేర్కొన్నారు. ఇందులో మతలబు ఏమో కానీ వాహనాన్ని సీజ్ చేసిన ఉంచిన ప్రాంతంలోనికి విలేకరులను కూడా విచారణ జరుగుతున్నదని ఆ పేరుతో లోనికి అనుమతించకుండా కాంపౌండ్ వాల్ గేటుకు తాళం వేయడం పట్టుబడిన వాహనం కూడా చూపించకుండా మేము మీడియాకు ఫోటోలు పంపిస్తామని అక్కడికి చేరుకున్న మీడియా మిత్రులకు తెలియజేయడం పలు ఆరోపణలకు తావిస్తోంది. పట్టుపడ్డ ఆ వాహనంలో ఏమి తరలిస్తున్నారు ఎందుకు తరలిస్తున్నారు ఎక్కడికి తరలిస్తున్న వాటి విలువ ఎంత అనేది బయటికి పొక్కకుండా జాగ్రత్తలు పాటిస్తున్నట్లు తెలుస్తుంది. లేకుంటే లోనికి ఎందుకు అనుమతించలేదు అనేది చర్చనీయాంశంగా మారింది. అటవీ శాఖలో పనిచేసే ఒకరిద్దరు ప్రమేయం కూడా అటవీ సంపద అక్రమ రవాణాలో ప్రమేయం ఉన్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి దీనిని కప్పిపుచ్చుకోవడానికే కొందరు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తుంది. ఇంటి దొంగలను పట్టుకోవడానికి జంకుతున్నట్లు విమర్శలు వెలువెత్తుతున్నాయి. కొందరిపైనే కేసు నమోదు చేసి చేతులు దులుపుకుంటారా లేక విచారణ పూర్తిగా దర్యాప్తు చేసి ఆరోపణలు ఎదుర్కొంటున్నట్లు ఉన్న ఒకరిద్దరి సిబ్బందిపై చర్యలు తీసుకుంటారా అనేది తేలాల్సి ఉంది
.

# బనగానపల్లెలో వైసీపీకి భారీ షాక్..

**జనార్దన్ రెడ్డి సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్న వైసీపీ నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ శివశంకర్ రెడ్డి.**

బనగానపల్లె ఏప్రిల్ 03:
బనగానపల్లె పట్టణ కరెంటు ఆఫీస్ ఏరియా మరియు బనగానపల్లె మండల యనకండ్ల గ్రామం నుంచి భారీగా టీడీపీలోకి చేరిన వైసీపీకి చెందిన వైసీపీ నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ సాదుల శివశంకర్ రెడ్డి మరియు నాయకులు కీలక నేతలు, కార్యకర్తలు కంకర రామచంద్రారెడ్డి, వెంగల్ రెడ్డి, ఎర్ర పాపన్న రాజు యాదవ్, పొట్టన్న రాముడు యాదవ్, బెనకం జయన్న యాదవ్, సానం రాజు యాదవ్, బోయ శ్రీనివాసులు, వడ్డే భాను, వాలంటీర్ భూపాల్, బండి వంశి, కాకనూరు విజయ్, జానకి రాముడు, సత్యం, రామ్మోహన్, గౌండ సుబ్బా, గడ్డగాల బాలు, తదితర 35 కుటుంబాలు బనగానపల్లె తెలుగుదేశం పార్టీలో జరిగిన చేరికల కార్యక్రమంలో వైసీపీ ని వీడి టీడీపీలో చేరారు.తదితర వారికి మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.



ఈ సందర్భంగా టీడీపీలో చేరిన నాయకులు మాట్లాడుతూ.. బనగానపల్లె నియోజకవర్గం అభివృద్ధి చెందాలి అంటే అది ఒక్క బీసీ జనార్ధన్ రెడ్డి తోనే సాధ్యమని అందుకనే వైసీపీ ని వీడి మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి సమక్షంలో టీడీపీలోల చేరటం జరిగింది అని తెలిపారు. 2024 ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడుని,బనగానపల్లె శాషణ సభ్యులుగా బీసీ జనార్దన్ రెడ్డిని గెలిపించుకోవడమే తమ ధ్యేయంమని ప్రకటించారు.



ఈ సందర్భంగా బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ.. చంద్రబాబు నాయుడుతోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో అటు సంక్షేమం ఇటు అభివృద్ధి సాధ్యమని, మనం అందరం కలిసికట్టుగా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా చేసుకుందాం అని పిలుపునిచ్చారు. అంతేకాకుండా పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి ఏ కష్టం వచ్చిన అండగా ఉంటామని, ప్రతి ఒక్కరికి పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు.

# చదువుతోపాటు సామాజిక స్పృహ కూడా విద్యార్థి దశ నుండే ప్రతి ఒక్కరు కలిగి ఉండాలి.

**- ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నంద్యాల జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల.**
**-రెడ్ క్రాస్ సహకారంతో విద్యార్థులను సామాజిక సేవా కార్యక్రమంలో భాగస్వాములను చేస్తాము.**




ఆంధ్ర ప్రగతి కోవెలకుంట్ల ఏప్రిల్ 03: కోయిలకుంట్ల ఎస్ వి బి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వేణుగోపాల్ రెడ్ క్రాస్ సహకారంతో చదువుతోపాటుగా సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వాములయ్యేలా, నాయకత్వ లక్షణాలు పెంపొందెలా విద్యార్థులను తీర్చిదిద్దుతామని కోవెలకుంట్ల ఎస్ వి బి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వేణుగోపాల్ గారు కళాశాలలో ఏర్పాటుచేసిన రెడ్ క్రాస్ కార్యక్రమల అవగాహన సదస్సులో తెలిపారు. కోవెలకుంట్ల పట్టణ శివారులోని ఎస్ వి బి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెడ్ క్రాస్ సేవా కార్యక్రమాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ వెంకటేశ్వర్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల , కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వేణుగోపాల్ లు హాజరవ్వగా ఇంగ్లీష్ అధ్యాపకులు భాస్కర్ రెడ్డి, తెలుగు అధ్యాపకులు శశాంక్ తో పాటుగా సుమారు 150 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ చైర్మన్ దస్తగిరి పర్ల మాట్లాడుతూ రెడ్ క్రాస్ గురించి రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో చేసే సేవా కార్యక్రమాల గురించి అవగాహన కల్పిస్తూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ రక్తదానం చేయవచ్చునని అలాగే రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో సిపిఆర్ ఫస్ట్ ఎయిడ్ లాంటి శిక్షణ కార్యక్రమాలు పర్యావరణ పరిరక్షణ వైద్య శిబిరాలు లాంటి సామాజిక కార్యక్రమాలు విద్యార్థుల సహకారంతో పరిధిలో విస్తృతంగా చేపడుతామన్నారు. కళాశాల ప్రిన్సిపల్ %శ్రీ%మాట్లాడుతూ రెడ్ క్రాస్ లో విద్యార్థులను భాగస్వాములను చేయాలని ఉద్దేశంతో కళాశాలలో యూత్ రెడ్ క్రాస్ కమిటీని ఏర్పాటు చేస్తున్నామని దాని ద్వారా పలు రకాల సేవా కార్యక్రమాలు చేపట్టే విధంగా రెడ్ క్రాస్ తో భాగస్వామ్యం చేసుకుంటున్నామని తెలిపారు.

# నిజం గెలవాలి పర్యటనను విజయవంతం చేయండి.

**-నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ .**




ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 03:రాష్ట్రవ్యాప్తంగా నారా భువనేశ్వరి గారు చేపట్టిన నిజం గెలవాలి కార్యక్రమం నంద్యాలకు విచ్చేస్తున్న తరుణంలో నిజం గెలవాలి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాజీ మంత్రివర్యులు నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ గారు తెలియజేశారు. ఈ సందర్భంగా టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఫరూక్ మాట్లాడుతూ.. నారా భువనేశ్వరి 4 ఏప్రిల్ 2024 రాత్రి ఎస్ ఎన్ ఫంక్షన్ హాల్ నందు బస చేస్తారని అనంతరం 5 ఏప్రిల్ 2024న ఉదయం 10 గంటలకు ఎస్ఎన్ ఫంక్షన్ హాల్ నుంచి బయలుదేరి 34 వ వార్డు వెంకటాచలం కాలనీకి చేరుకొని చంద్రబాబు నాయుడు అరెస్ట్ అయ్యారనే వార్త విని మరణించిన వారి కుటుంబాన్ని పరామర్శిస్తారని అక్కడినుంచి ఉదయం 11 గంటలకు 13 వ వార్డుకు చేరుకొని అక్కడ కూడా చంద్రబాబు నాయుడు అరెస్ట్ అయ్యారని వార్త విని మరణించిన వారి కుటుంబాన్ని పరామర్శిస్తారని అలాగే 11:45 కు మహానంది కి బయలుదేరుతారని అనంతరం 6 ఏప్రిల్ 2024 న ఉదయం 10 గంటలకు ఎస్ఎన్ ఫంక్షన్ హాల్ లో మహిళలతో ముఖాముఖి ఉంటుందని అనంతరం పాణ్యం బయలుదేరుతారన్నారు. కావున ప్రజలందరూ ఈ యాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# మరోసారి ఆశీర్వదించాలని ప్రజలను కోరుతున్న

## వైసిపి అభ్యర్థి ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 03:**
నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని 33 వ వార్డు జ్ఞానాపురంలో వార్డు కౌన్సిలర్ ఎద్దు మనోరంజని వార్డ్ ఇంచార్జ్ ఎద్దు రవికుమార్ ఆధ్వర్యంలో వైసీపీ అభ్యర్థి ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. చిక్కటి చిరునవ్వుతో ఆప్యాయతతో ప్రతి ఒక్కరిని పలకరిస్తూ వచ్చే ఎన్నికలలో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా రవిచంద్ర కిషోర్ రెడ్డిని ఎంపీ అభ్యర్థిగా పోచా బ్రహ్మానందరెడ్డిని ఆశీర్వదించాలని ప్రజలను కోరారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ.. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉండి రాష్ట్ర ప్రజలకు ఏం చేశావని ఒక్కసారి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి చేసిన వాటిలో పది శాతం కూడా చేయలేకపోయావని అన్నారు తెలుగుదేశం నాయకులు ఎన్నికల సమయంలో తప్పుడు వాగ్దానాలు చేసి ఓట్లు వేయించుకున్న తర్వాత వారిచ్చిన మేనిఫెస్టోను పక్కన పడేయడం తప్ప ప్రజలకు ఒక మంచి చేసిన పాపను పోలేదన్నారు. నంద్యాలలో టిడిపి అభ్యర్థి 17 సంవత్సరాలు పదవులు పొంది చెప్పుకోవడానికి ఒక్కటంటే ఒక పని కూడా చేయలేకపోయాడు వైఎస్ఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నంద్యాలలో సంక్షేమం అభివృద్ధి ఎంత గొప్పగా జరిగిందో ప్రజలందరికీ తెలుసు అన్నారు. మొట్టమొదటిగా నంద్యాలలో జిల్లాగా ప్రకటించిన గొప్ప నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఎన్నికలలో వైఎస్ఆర్ ప్రభుత్వం మరోసారి ఆశీర్వదించాలని ప్రజలందరిని వైసిపి అభ్యర్థి ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి ప్రజలను కోరారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర దృశ్యకతల డైరెక్టర్ సునీత అమృతరాజ్, ఏపీ ఎస్పీడీసీఎల్ డైరెక్టర్ శశికళా రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ లు గంగిశెట్టి శ్రీధర్ ,పాంషావలి, సచివాలయాల కన్వీనర్ దాల్మిల్ అమీర్, మరియు వార్డు వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# నంద్యాల అభివృద్ధికి ఓటెయ్యండి.

## .మీ బిడ్డ శిల్పా రవి రెడ్డిని మరోసారి ఆశీర్వదించండి.

ఆంధ్ర రాష్ట్ర ప్రగతికి, నంద్యాల ఏప్రిల్ 03: అభివృద్ధికి మరోసారి ఓటెయ్యాలని రాష్ట్రంలో జగనన్న పాలక కొనసాగాలంటే, నంద్యాల అభివృద్ధి సాధించాలంటే మేనెల 13వ తేదిన జరుగనున్న ఎన్నికలల్లో మీ అందరి చల్లని దీవెనలు ఆశీర్వాదాలు తమపై ఉంచాలని వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవి చంద్రకిషోర్ రెడ్డి ప్రజలకు కోరారు. నంద్యాల నియోజకవర్గం నంద్యాల మండలంలోని కానాల గ్రామపంచాయతీ పరిధిలో మార్కెడ్ చైర్మన్ పి పి నాగిరెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ విజయ శేఖర్ రెడ్డి, ఏపీ ఎస్పీడీసీఎల్ డైరెక్టర్ శశికళ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ మహేశ్వరరెడ్డి, నంద్యాల మండల అధ్యక్షుడు శెట్టి ప్రభాకర్, వ్యవసాయ శాఖ డైరెక్టర్ జగదీశ్వర్ రెడ్డి , పాల్గొన్నారు. ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది. అడుగడుగునా గ్రామ ప్రజలు శిల్పా రవి రెడ్డి కి నీరాజనాలు పలుకుతూ ఘన స్వాగతం పలికారు.
ఈ సందర్భంగా గ్రామ ప్రజలను ఉద్దేశించి శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ...కేవలం వైఎస్సార్సీపీ ప్రభుత్వం అధికారంలో వచ్చినప్పటినుండి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అనుకున్న దానికన్నా ఎక్కువగానే చేపట్టామని గర్వగా చెబుతున్నామన్నారు. అలాగే సంక్షేమ పథకాలకు సంబంధించి అర్హులైన వారికి నేరుగా వారి వారి





ఖాతాల్లో నగదు జమచేయడం జరిగిందని చెప్పారు. కేవలం ఈ స్వల్ప వ్యధిలోనే ఇంత అభివృద్ధిని చేసి చూపించామని తెలిపారు. నంద్యాల నియోజకవర్గానికి వస్తే నంద్యాల జిల్లాగా మార్పుచేయడం, మెడికల్ కళాశాల, 500 పడకల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి, 100కోట్లతో రానున్న రోజుల్లో జిల్లా కలెక్టర్ కార్యాలయం నిర్మాణం, నేషనల హైవే, కళాశాలలు, పాఠశాలలు, ఆర్బీకేలు, హెల్త్ క్లినిక్కు, సచివాలయాలు ఇలా చెప్పకుంటూ పోతే అనేక అభివృద్ధి చేశామని గర్వంగా చెబుతున్నామన్నారు. అయితే చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో ఏమి అభివృద్ధి చేశారో చెప్పాలని, అలాగే టీడీపీ అధికారంలో చెప్పుకోదగ్గ సంక్షేమ పథకం ఏదైనా ఉందా అంటే ఏదీ గుర్తుకు వచ్చే పరిస్థితి లేదన్నారు. జగనన్న ప్రభుత్వంలో ఎన్ని పథకాలను అమలు చేశారో వాటి ద్వారా ప్రజలు ఎంత మేర మేలులును పొందారో ప్రజలే చెబుతారన్నారు. అలాగే నంద్యాలలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీలో ఉన్న సీనియర్ నాయకుడు తాను 15 సంవత్సరాల కాలంలో నంద్యాలకు ఏమి చేశారో చెప్పాలని సూటిగా ప్రశ్నించారు. జగనన్న సీఎం కావాలంటే నంద్యాలలో ఎమ్మెల్యేగా శిల్పా రవి చంద్రకిషోర్ రెడ్డిని, ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. రాష్ట్ర ప్రగతికి అడ్డుకట్ట వేసే టీడీపీ నాయకులకు రానున్న ఎన్నికల్లో సరైన జవాబును మీ ఓటు ద్వారా చెప్పాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్ పిపి మధుసూదన్ రెడ్డి, గోస్పాడు జేసిఎస్ కన్వీనర్ రాజశేఖర్ రెడ్డి ,సర్పంచ్ బావమ్మ ,ఎంపిటిసిలు రంగారావు, ఫరూక్, కార్యకర్తలు అభిమానులుపాల్గొన్నారు.

# ప్రజలు మార్పు కోరుకుంటున్నారు

## - ఆ మార్పు కేవలం కూటమి ద్వారానే సాధ్యం. - నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్

**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 03:**
రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకోవాలి రాష్ట్ర ప్రయోజనాల కోసం కూటమిగా ఏర్పాటయ్యి ఆంధ్రప్రదేశ్ కు రావాల్సిన నిధులు అభివృద్ధి కోసమే రాష్ట్రంలో కూటమిగా జత కట్టడం జరిగిందని ప్రజల శ్రేయస్సును వారి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని కూటమి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జగన్మోహన్ రెడ్డి అరాచక పాలన నుంచి రాష్ట్రాన్ని కాపాడేందుకు ఆంధ్రప్రదేశ్లోని దుష్టశక్తులను ఓడించేందుకు ఈ కూటమిగా ప్రజల్లోకి వస్తున్నామని మాజీ మంత్రివర్యులు నంద్యాల కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ గారు , జనసేన నంద్యాల సమన్వయకర్త విశ్వనాథ్ , సుధాకర్ , రవి తెలియజేశారు.ఈ సందర్భంగా స్థానిక టిడిపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఫరూక్ మాట్లాడుతూ.. సంక్షేమ పథకాలు అభివృద్ధి పట్ల నిబద్ధత కలిగిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని రాష్ట్రంలో ఎన్డీయే కూటమి



సంపద సృష్టించి ప్రతి ఆంధ్రునికి అండగా నిలుస్తుంది అన్నారు . రాష్ట్రంలో దళితులకు సరైన స్వేచ్ఛ లేదని ప్రభుత్వ అక్రమాలపై ప్రశ్నిస్తే దాడులు చేస్తున్నారని కేసును పెడుతున్నారని గత ఐదేళ్లలో దళితులపై 6000 కేసులకు పైగా పెట్టారని 188 మంది దళితుల హత్యకు గురయ్యారున్నారు. కానీ ముఖ్యమంత్రి పదవిలో ఉండి జగన్ రెడ్డి ఏ ఒక్క ఘటనపై కూడా స్పందించలేదని వైసిపి ఎమ్మెల్సీ దళితుడిని చంపి అతను మృతదేహాన్ని డోర్ డెలివరీ చేసినప్పుడు ఈ సిగ్గులేని ముఖ్యమంత్రి దానిపై కూడా స్పందించలేదన్నారు. దళితులు అంతా ఏకం కావాలని మే 13న మీ ఓటును కూటమి అభ్యర్థులకు వేయాలని అప్పుడే దళితులకు న్యాయం జరుగుతుందన్నారు. జగన్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు ఏడుసార్లు విద్యుత్ చార్జీలు పెంచారని మాకూటమి అధికారంలోకి రాగానే కరెంట్ చార్జీలు పెంచబోమని హామీ ఇస్తున్నామన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలకు అన్న క్యాంటీన్లు ప్రారంభిస్తామని నాసిరకం మద్యాన్ని నిర్మూలిస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చే బాధ్యత తెలుగుదేశం పార్టీ తీసుకుంటుందన్నారు. ఆర్థిక పరిమితులు ఉన్నప్పటికీ మేము అనేక నీటిపారుదల తాగునీటి ప్రాజెక్టులు ప్రారంభించామని రాష్ట్ర విభజన తర్వాత 2014 ఎన్నికల్లో గెలిచిన తర్వాత ఆర్థిక అవరోధాలు ఉన్నప్పటికీ ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి సాధించామన్నారు అధికారంలోకి వచ్చిన ఐదేళ లో యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని , ఉద్యోగం వచ్చేవరకు ప్రతి నెల నిరుద్యోగ భృతి కింద 3000 రూపాయలు ఇస్తామని తల్లికి వందనం పథకం కింద విద్యార్థులకు 15000 ఏటా ఇస్తామని అన్నదాత పథకం ద్వారా రైతులకు 20వేల అందజేస్తామన్నారు. అలాగే ప్రతి ఏడాది మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామని తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో టిడిపి నంద్యాల మండల కన్వీనర్ విశ్వనాథరెడ్డి , పుసులూరు గోపాల్ రెడ్డి మరియు జనసేన, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎన్ఎండి ఫిరోజ్, ఎన్ఎండి ఫయాజ్.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 03:నంద్యాల పట్టణంలోని జామియా మర్కర్స్ మసీద్ నందు ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో టిడిపి నంద్యాల జిల్లా కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ , టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్, ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ.. జామియా మర్కర్స్ మసీద్ నందు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని ఈ రంజాన్ పండుగను ముస్లిం సోదరులు సోదరీమణులు అందరూ సంతోషంగా జరుపుకోవాలని ఆ అల్లా దీవెనలు అందరిపై ఎల్లప్పుడూ ఉండాలని దువా నిర్వహించారు. అనంతరం మసీద్ కమిటీ సభ్యులు ఫిరోజ్ కు, ఫయాజ్ కు శాలువాలతో సత్కరించుకోవడం జరిగింది . ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.





# బాల అకాడమీ పాఠశాల లో ఘనంగా జరిగిన గ్రాడ్యుయేషన్ డే.




ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 03:
నంద్యాల పట్టణంలోని పార్కు రోడ్డు సమీపంలో గల బాలాకాడమీ పాఠశాలలోని రవీంద్ర ప్రైమరీ స్కూల్ ని చిన్నారులకు 3వ తేదీన అనగా బుధవారము గ్రాడ్యుయేషన్ డే ను నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి పాఠశాల కరస్పాండెంట్ ఎం.జి.వి. రవీంద్రనాథ్ ప్రిన్సిపల్ శ్రీమతి మాధవీలత మాట్లాడుతూ విద్య యొక్క ప్రాముఖ్యతను ఈ సమాజంలో విద్యకున్న గౌరవము విశిష్టతను గురించి మరియు క్రమశిక్షణ గురించి సమయపాలన గురించి చిన్నారులకు అర్థమయ్యే విధంగా తెలియజేశారు. చిన్నారులందరు బాగా చదువుకొని ఉన్నతమైన స్థానంలో ఉండాలని తెలియజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల చిన్నారుల తమదైన శైలిలో తమ ప్రతిభను కనపరిచారు. ఈ కార్యక్రమాల్లో పాఠశాల కరస్పాండ్ ఎం.జి .వి. రవీంద్రనాథ్ ప్రిన్సిపల్ శ్రీమతి మాధవీలత మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులందరూ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# చెన్నూరు ప్రాథమికోన్నత పాఠశాలలో రికార్డుల తనిఖీ.




ఆంధ్ర ప్రగతి సిరివెళ్ల ఏప్రిల్ 03:
నంద్యాల జిల్లా శిరివెళ్ల మండలం చెన్నూరు ప్రాథమికోన్నత పాఠశాలలో సమాచార హక్కు చట్టం 2005 దరఖాస్తు ద్వారా పాఠశాలకు మంజూరైన నిధులు వాటికి సంబంధించిన ఖర్చుల వివరాలు పరిశీలించడం జరిగిందని కె. సతీష్ కుమార్ తెలిపారు.చెన్నూరు పాఠశాలకు మంజూరైన నిధుల గురించి వాటి వివరాలు కావాలని సమాచార హక్కు చట్టం 2005, సెక్షన్ 6 (1) ప్రకారం దరఖాస్తు చేసుకోగా, ఆ పాఠశాల ప్రస్తుత హెచ్ఎం విజయ విద్యావతి సమాచారం అధికంగా ఉందనీ స్కూల్ వచ్చి పరిశీలించుకొని అవసరమగు సమాచారం పొందుకోవాలని లేఖ వ్రాయడం జరిగింది. అందులో భాగంగా నేడు పాఠశాల సందర్శించి రికార్డులను పరిశీలించి అందులో అవకతవకలకు గురైన సమాచారం జీరాక్స్ రూపంలో కోరడం జరిగింది. కె. సతీష్ కుమార్ మాట్లాడుతూ స్కూల్ కు మంజూరైన నిధులలో అనేక అవకతవకలు జరిగినట్లు, గతంలో హెచ్.ఎం గా పనిచేసిన షణ్ముఖ రెడ్డి పీరియడ్ లో జరిగినట్లు తెలిపారు.
అందులో అధికంగా జిరాక్స్ లకు, ట్రాన్స్ పోర్ట్, స్వీట్స్ కొరకు, టీ కొరకు ఖర్చు చేసినట్లు బిల్లులు టాంపరింగ్ చేసి అధికంగా దిద్దుకున్నట్లు తేలిందనీ తెలిపారు. రికార్డుల పరిశీలన చేయుచున్న సమయంలో ఆకస్మిక తనిఖీపై వచ్చిన శిరివెల్ల మండల విద్యాధికారి శంకర్ ప్రసాద్ కూడా స్కూల్ కు మంజూరైన నిధుల ఖర్చు విషయంలో గతంలో పనిచేసిన షణ్ముఖ రెడ్డి ద్వారా గొల్మాల్ జరిగినట్లు గుర్తించి అవాక్కయ్యారు.ప్రస్తుత హెచ్.ఎం విద్యావతి నుండి వివరాలు సేకరించి జిల్లా విద్యాశాఖ అధికారి కి, రాష్ట్ర విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు సతీష్ కుమార్ తెలిపారు.

# వైసీపీని ఓడించి బంగాళాఖాతంలో కలపడానికి ప్రజల సిద్ధంగా ఉన్నారు..!

(మొదటి పేజీ తరువాయి)

నిన్ననే చూశాం. పెన్షన్ల పేరిట కొత్త డ్రామాకు తెరలేపారు. ఎప్పటినుంచో పేదలు, వృద్ధులు, వికలాంగులకు పెన్షన్లు ఇవ్వడం జరుగుతోంది. ఎవరు ప్రారంభించారు ఈ పెన్షన్లు? మొట్టమొదటిసారిగా నందమూరి తారక రామారావు రూ.35తో పెన్షన్లు ప్రారంభించారు. రూ.200గా ఉన్న పెన్షన్ ను 2014లో నేను ముఖ్యమంత్రిని అయ్యాక రూ.2 వేలు చేశాం. ఇప్పుడు ఈయన వచ్చిన ముక్కుతూ మూలుగుతూ వెయ్యి రూపాయలు పెంచాడు. పెంచుకుంటూ పోతానని రూ.250 పెంచుతూ వచ్చాడు. ఇప్పుడది రూ.3 వేలు అయ్యేసరికి ఈయన పోతున్నాడు. నేను గత ఎన్నికల్లో గెలిచి ఉంటే మొదటి నెలే రూ.3 వేలు ఇచ్చేవాడ్ని. ఇప్పుడు రూ.4 వేలు ఇస్తామని హామీ ఇచ్చారు. ఏపీలో ఓట్ల కోసం అధికార పార్టీ దిగజారిపోయింది. పెన్షన్లపై నీచ రాజకీయాలు చేస్తోంది. వాలంటీర్ వ్యవస్థకు నేను వ్యతిరేకం కాదు. వాలంటీర్లు తటస్థంగా ఉండాలని కోరుతున్నాం. రేపు వచ్చేది ఎన్డీయే ప్రభుత్వం. మీకు కూడా న్యాయం చేస్తాం. వాలంటీర్లలో బాగా చదువుకున్నవారు ఉన్నారు... రూ.5 వేలు కాదు, వారు రూ.50 వేలు సంపాదించుకునే మార్గం నేను చూపిస్తానని హామీ ఇచ్చారు. వాలంటీర్లను రెచ్చగొట్టి రాజీనామాలు చేయించి, వారిని వైసీపీ కార్యకర్తలుగా తయారుచేస్తున్నారు. వాలంటీర్లు ప్రభుత్వ ఉద్యోగులు కారు, పూర్తిస్థాయి ప్రభుత్వ ఉద్యోగులే పెన్షన్లు పంపిణీ చేయాలని ఎన్నికల సంఘం చాలా స్పష్టంగా చెప్పింది. సచివాలయ ఉద్యోగుల సాయంతో రెండ్రోజుల్లోనే అందరికీ పెన్షన్లు పంపిణీ చేయొచ్చు... ఇంటింటికీ వెళ్లి పెన్షన్లు ఇవ్వొచ్చు. కానీ, కోడికత్తి డ్రామా కమలహాసన్ చేసిన పని మీరందరూ చూశారని సెటైర్ వేశారు. ఈయనకు సానుభూతి కావాలి. బాబాయ్ ని చంపి సానుభూతి తెచ్చుకుని 2019 ఎన్నికల్లో ఓట్లు తెచ్చుకున్నాడు. అదే సమయంలో కోడికత్తి డ్రామా ఆడాడు. ఈయనను కోడికత్తితో చంపేస్తారట. ఆ డ్రామాతో కూడా ఓట్లు సంపాదించాడు. ఇప్పుడు వృద్ధులను కూడా చంపేసి, మా వల్లే చనిపోయారని డ్రామాలు ఆడిస్తున్నారని విమర్శించారు.

# ఏపీ రాజకీయాలపై నటుడు నరేష్ సంచలన వ్యాఖ్యలు.

(మొదటి పేజీ తరువాయి)



లీడ్ ప్లేయర్లంతా ఒకరిపై ఒకరు ఆరోపణలు, ప్రత్యారోపణలతో ఏపీ రాజకీయాలు గందరగోళ పరిస్థితి నెలకొంది. వీటన్నింటి మధ్యలో సీనియర్ నటుడు, బీజేపీ నేత నరేష్ ఆంధ్రప్రదేశ్ రాజకీయ పరిణామాలు.. ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై అద్భుతమైన విశ్లేషణ.. అంచనాతో కీలక వ్యాఖ్యలు చేశారు. 'రాష్ట్రంలో అధికార మార్పిడికి ముందు పెద్ద రక్తపాతం జరిగే అవకాశం ఎక్కువగా ఉందని నా నమ్మకం' అని ఎక్స్‌లో రాసుకొచ్చారు నరేష్. అయితే.. ఇప్పుడు ఆయన చేసిన ట్వీట్ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికే ప్రతిపక్ష పార్టీలు, టీడీపీ, కాంగ్రెస్, జనసేన, బీజేపీలు వైఎస్సార్‌సీపీ సామూహిక హత్యలకు పాల్పడుతోందని, అభివృద్ధిని పూర్తిగా విస్మరించిందని, ఉచితాలతో ప్రజలను సోమరులుగా మారుస్తున్నాయని, వివిధ మాఫియాలకు పాల్పడుతూ ప్రజలను దోచుకుని ఖజానాను దివాళా తీస్తున్నారని ఆరోపిస్తున్నాయి.

ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు టీడీపీ చేస్తోన్న పనిని ప్రజల్లోకి ప్రతికూలంగా తీసుకుపోయేందుకు అధికార వైసీపీ శక్తికి మించి శ్రమిస్తోంది. ఈ నేపథ్యంలోనే.. టీడీపీ మద్దతుదారులను బెదిరించి, కేసులు పెట్టి తమవైపు లాక్కొవడానికి ప్రయత్నాలూ చేస్తోందనే ఆరోపణలు బాహాటంగానే వినిపిస్తున్నాయి. అయితే.. బుజ్జగింపులకు విననివారిపై దాడులకు సైతం దిగుతున్నారనేది ప్రతిపక్షాల ప్రధాన ఆరోపణలు. వీటన్నింటినీ కేంద్రీకృతం చేస్తూ నరేష్ చేసిన వ్యాఖ్యలు ఉటంకిస్తూ.. ఏపీలోని రాజకీయవర్గాలు ఆలోచనలో పడ్డాయి.

# ఇంటి వద్దే పెన్షన్లు ఇవ్వలేరా?

## నా సినిమా రిలీజైతే థియేటర్ల వద్ద రెవెన్యూ ఉద్యోగులను నియమిస్తారు... : పవన్ కల్యాణ్ ఇళ్ల వద్దే పెన్షన్లు అందించడానికి ఏంటి ఇబ్బంది? అని సూటిగా ప్రశ్నించిన పవన్



ఆంధ్ర ప్రగతి అమరావతి ఏప్రిల్ 03: ఏపీలో ఇవాళ్టి నుంచి పెన్షన్లు అందిస్తుండగా, సచివాలయాలకు వృద్ధులను మంచాలపై మోసుకువస్తున్న ఘటనలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. దీనిపై పవన్ కల్యాణ్ స్పందించారు. ఏపీ చీఫ్ సెక్రటరీ గారూ... వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులకు ఇళ్ల వద్దే పెన్షన్లు అందించడానికి ఉన్న ఇబ్బంది ఏమిటి? అని సూటిగా ప్రశ్నించారు. "పవన్ కల్యాణ్ సినిమా రిలీజ్ అయితే థియేటర్ల వద్ద రెవెన్యూ ఉద్యోగులకు డ్యూటీలు వేస్తారు. తహసీల్దార్ నెంబర్లు ఇస్తారు. మరి అదే ఉద్యోగులను పెన్షన్లు ఇవ్వడానికి వినియోగించుకోలేరా? పెన్షన్లు ఇవ్వడానికి ఉద్యోగులే లేరా? కరోనా కాలంలో మద్యం షాపుల వద్ద ఉద్యోగులకు డ్యూటీలు వేసిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు, గ్రామ రెవెన్యూ యంత్రాంగం ద్వారా పెన్షన్లను ఇళ్ల వద్దే ఇవ్వొచ్చు. వైసీపీ నాయకులు చేసే మెలో డ్రామాలకు, బ్లేమ్ గేమ్స్ కు ప్రభుత్వ నిర్ణయాలు బలం ఇస్తున్నాయి" అని పవన్ ట్వీట్ చేశారు. అంతేకాదు, భీమ్లానాయక్ సినిమా రిలీజ్ సమయంలో థియేటర్ల వద్ద ఉద్యోగులను నియమిస్తూ వెలువడిన ఉత్తర్వుల ప్రతిని కూడా పవన్ కల్యాణ్ పంచుకున్నారు.

# ఏపీలో తీవ్ర విషాదం.. పెన్షన్ కోసం వెళ్లి వృద్ధుల మృతి..!

(మొదటి పేజీ తరువాయి)

ఏపీలో పింఛన్ల కోసం వెళ్లి ఇద్దరు వృద్ధులు చనిపోయారు. నేటి నుంచి అనగా ఏప్రిల్ 3, బుధవారం నుంచి పింఛన్ల పంపిణీ ప్రారంభం కాగా.. ఉదయం నుంచి లబ్ధిదారులు సచివాలయాల వద్దకు పెద్ద సంఖ్యలో చేరుకున్నారు. పింఛన్ల కోసం ఎదురు చూస్తున్న క్రమంలోనే వేసవి భానుడి ప్రతాపాన్ని భరించలేక తిరుపతి, కృష్ణాజిల్లాలో ఇద్దరు వృద్ధులు చనిపోయారు. కృష్ణా జిల్లా గంగూరులో 80 ఏళ్ల వజ్రమ్మ అనే వృద్ధురాలు వడదెబ్బ తగిలి చనిపోయింది. పింఛన్ కోసం ఉదయం నుంచి ఎదురుచూస్తోన్న వజ్రమ్మ.. ఎండదెబ్బకు తాళలేక అస్వస్థతకు గురై.. ప్రాణాలు విడిచినట్లు స్థానికులు చెప్పుకొచ్చారు.అలాగే తిరుపతి జిల్లా నెరబైలులోనూ మరో వృద్ధుడు కూడా పింఛన్ కోసం ఎదురు చూస్తూ ప్రాణాలు కోల్పోయాడు. పింఛన్ కోసం నేటి ఉదయం నుంచి సచివాలయం వద్ద ఎదురు చూస్తోన్న షేక్ అసం సాహెబ్ అనే వృద్ధుడు.. కళ్లు తిరిగి పడిపోయాడు. స్థానికులు, కుటుంబ సభ్యులు అతడిని ఆస్పత్రికి తరలించేలోగా షేక్ అసం సాహెబ్ చనిపోయాడు. ప్రతి నెల మొదటి తారీఖునే వాలంటీర్లు తమ ఇంటి గడప వద్దకే వచ్చి పింఛన్లు ఇచ్చే వారని.. కానీ టీడీపీ కుట్రల కారణంగా ఈ నెల తాము ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వృద్ధులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇక బుధవారం నుంచి సచివాలయాల వద్ద పింఛన్లు పంపిణీ చేయనున్నట్లు ఏపీ ప్రభుత్వం మంగళవారం మార్గదర్శకాలు జారీ చేసింది. బుధవారం నుంచి అనగా ఏప్రిల్ 3 నుంచి నాలుగు రోజుల పాటు అంటే ఏప్రిల్ 6 వరకూ పింఛన్లు పంపిణీ చేయనున్నట్లు తెలిపింది. అనారోగ్యంతో ఉన్నవారు, దివ్యాంగులు, వితంతువులకు ఇంటి వద్దకే పింఛన్ పంపిణీ చేస్తారని మార్గదర్శకాల్లో స్పష్టం చేసింది. అంతేకాక అయితే నాలుగు రోజుల పాటు పింఛన్ల పంపిణీ జరుగుతుందని.. ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అధికారులు చెప్తున్నారు. అందరికీ పింఛన్లు అందుతాయని.. ఆందోళన అవసరం లేదని అధికారులు చెబుతున్నారు.

# ప్రజలు స్వేచ్ఛగా , నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి.

**-ప్రజల భద్రతకు భరోసా కల్పించేందుకే పోలీసుల కవాతు. -ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడమే పోలీసుల లక్ష్యం.**
**-నంద్యాల జిల్లాలోని పలు ప్రాంతాలలో కేంద్ర సాయుధ బలగాల తో పోలీసుల కవాతు. -జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి**



ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా ఏప్రిల్ 03: ప్రశాంత వాతావరణంలో త్వరలో జరుగనున్న 2024 సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా నంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి ఆదేశాలమేరకు నంద్యాల జిల్లాలోని పలు ప్రాంతాలలో కేంద్ర సాయుధ బలగాలతో కలిసిపోలీసులు కవాతు నిర్వహించారని నంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి నేడు ఒక ప్రకటనలో తెలిపారు. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్నందున కేంద్ర సాయుధ బలగాలతో కలిసి జిల్లా పోలీసులు ప్రజల భద్రతకు భరోసా కల్పించేందుకు, ఎటువంటి అల్లర్లు జరగకుండా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా, శాంతిభద్రతలను కాపాడడానికి, రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా ప్రశాంత వాతవరణం కల్పించడమే పోలీసుల ధ్యేయమని కేంద్ర సాయుధ బలగాల పోలీసులతో కవాతు నిర్వహించారన్నారు.ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలని జిల్లా ప్రజలకు జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.ఎన్నికలలో ప్రజలు ఓటు హక్కును స్వేచ్ఛగా, నిర్భయంగా వినియోగించుకునేలా దానికి జిల్లా పోలీసు యంత్రాంగం సహకారం ఎల్లవేళలా ఉంటుందని జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి తెలియజేశారు.

బుధవారం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బనగానపల్లె టౌన్ నందు పలు ప్రాంతాలలో పెట్రోల్ బంక్ , పాతబస్టాండ్, జీఎం సర్కిల్, వదలకు ప్రాంతాల్లో జిల్లా ఎస్పీ గారితో పాటు డోన్ డిఎస్పి బనగానపల్లె టౌన్ మరియు రూరల్ సీఐలు నందివర్గం ఎస్ఐ బిఎస్ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు. నంద్యాల టౌన్ నందు చాంద్ బడా, ఆత్మకూరు బస్టాండ్ ,గాంధీ చౌక్, హరిజన పేట మొదలగు ప్రాంతాల్లో నంద్యాల టౌన్ డిఎస్పి తో పాటు వన్ టౌన్ సిఐ మరియు ఎస్ఐలు సిబ్బంది పోలీస్ కవాతు నిర్వహించారు.

# ఎన్నికల ముందర వైసీపీ కి మరో బిగ్ షాక్..


## వైసీపీకి రాజీనామా చేసిన కేంద్ర మాజీ మంత్రి..!



ఆంధ్ర ప్రగతి అమరావతి ఏప్రిల్ 03: వైఎస్ఆర్సీపీకు మాజీ కేంద్ర మంత్రి కిల్లి కృపారాణి రాజీనామా చేశారు. తన రాజీనామా పత్రాన్ని నేరుగా సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డికే పంపించారు. ఏపీలో రాజకీయాలు చేరికలు, చీలికలు, పొత్తులు, ఎత్తులు, ప్రచారాలు, సభలతో వాడివేడిగా సాగుతున్నాయి.ఇప్పటికే అధికార వైఎస్ఆర్సీపీ రాష్ట్ర వ్యాప్తంగా పోటీ చేసే లోక్ సభ, అసెంబ్లీ అభ్యర్థులను ప్రకటించింది. ఎన్నికల ప్రచారంలో దూకుడు ప్రదర్శిస్తోంది. పార్టీ అధినేత సీఎం జగన్ మోహన్ రెడ్డి బస్సుయాత్రలతో బిజీబిజీగా గడుపుతున్నారు. ఇలాంటి తరుణంలో మాజీ కేంద్ర మంత్రి కిల్లి కృపారాణి రాజీనామా చేయడం ఆ నియోజకవర్గంలో కాస్త ఎదురుదెబ్బ తగిలిందనే చెప్పాలి. కిల్లి కృపారాణి 2009 సార్వత్రిక ఎన్నికల్లో శ్రీకాకుళం పార్లమెంట్ స్థానం నుంచి గెలుపొందారు. వైఎస్ఆర్ హయాంలో ఈమె కాంగ్రెపార్టీలో మంత్రి పాత్ర పోషించారు. అప్పట్లో తనకు టీడీపీ నుంచి ప్రత్యర్థిగా బరిలో నిలిచిన ఎర్రన్నాయుడు పై పోటీ చేసి ఘన విజయం సాధించారు. కీలక నేతను ఢీ కొట్టడంతో తొలి ప్రయత్నంలోనే మంత్రిపదవిని సాధించగలిగారు.

ఆ తరువాత వైఎస్ మరణానంతరం చోటు చేసుకున్న రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో 2019లో సీఎం జగన్ సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆమె స్థాయికి జిల్లా అధ్యక్షురాలి పదవిని కూడా ఇచ్చింది అధిష్ఠానం. అయితే గత కొంత కాలంగా తనకు తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదనేది ఆమె చెబుతున్న మాట. దీంతోనే పార్టీ వేడేలా నిర్ణయం తీసుకున్నారని ఆమె సమీపవర్గాలు చర్చించుకుంటున్నారు. గత ఎన్నికల్లో అంటే 2019లో ప్రత్యక్షంగా పోటీ చేసేందుకు టికెట్ ఇవ్వకపోయినా రాజ్యసభ అయినా వస్తుందని ఆమె ఆశపడ్డారు. అప్పుడు అవకాశం దక్కలేదు. మొన్న జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో కూడా అభ్యర్థిగా ప్రకటిస్తారని అనుకున్నారు. కానీ వైసీపీ అధిష్టానం ఆమెకు అవకాశం ఇవ్వకపోవడంతో.. ఆలోచించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. 2024 ఎన్నికల్లో అయినా తన పరిధిలోని ఏదో ఒక నియోజకవర్గం నుంచి పోటీ చేసేందుకు టికెట్ వస్తుందని ఆశించారు. కానీ చివరికి ఎక్కడా ఆమె పేరు లిస్ట్ లో కనిపించలేదు. అందుకే మాజీ మంత్రి కిల్లి కృపారాణి పార్టీ వీడుతున్నట్లు బుధవారం కీలక నిర్ణయం తీసుకున్నారు. త్వరలోనే వైఎస్ షర్మిల ఆధ్వర్యంలో కాంగ్రెస్ కండువా కప్పుకోనున్నట్లు తెలుస్తోంది. ఆమె కుమారుడు విక్రాంత్ కు టెక్కలి నుంచి శాసనసభకు పోటీ చేసే అవకాశం ఇస్తామన్న హామీతో హస్తం పార్టీతో చెయ్యి కలిపేందుకు సిద్దమైనట్లు సమాచారం. అయితే త్వరలోనే తన భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తానన్నారు మాజీ కేంద్ర మంత్రి కిల్లి కృపారాణి.

# వాలంటీర్లు పెన్షన్ ఇవ్వకూడదన్న ఈసీ ఆదేశాలను సవాల్ చేస్తూ పిటిషన్.. :కొట్టేసిన ఏపీ హైకోర్టు




**ఆంధ్ర ప్రగతి అమరావతి ఏప్రిల్ 03:** ఎన్నికల నేపథ్యంలో అన్ని కార్యకలాపాల నుంచి ఏపీ వాలంటీర్లను ఎన్నికల సంఘం దూరంగా ఉంచిన సంగతి తెలిసిందే. ఎన్నికల ప్రక్రియలో వాలంటీర్లు పాల్గొనరాదని ఈసీ స్పష్టమైన ఆదేశాలను జారీ చేసింది. పెన్షన్లను కూడా వాలంటీర్లు ఇవ్వడానికి వీల్లేదని ఆదేశించింది. ఈ నేపథ్యంలో, వాలంటీర్లు పింఛన్లు ఇవ్వకుండా కేంద్ర ఎన్నికల సంఘం జారీ చేసిన ఆదేశాలను సవాల్ చేస్తూ ఏపీ హైకోర్టులో పిటిషన్ దాఖలయింది. గుంటూరుకు చెందిన ఓ మహిళ ఈ పిటిషన్ వేశారు. వాలంటీర్లు ఇంటికి వచ్చి పెన్షన్లు ఇవ్వకపోతే పెన్షనర్లు చాలా ఇబ్బంది పడతారని పిటిషన్ లో ఆమె పేర్కొన్నారు.

ఈ పిటిషన్ ను హైకోర్టు డిస్మిస్ చేసింది. వాలంటీర్ల విషయంలో ఈసీ చర్యలను హైకోర్టు సమర్థించింది. పెన్షన్లు వేరే మార్గాల్లో అందించాలంటూ కలెక్టర్లకు సీఎస్ ఆదేశాలు జారీ చేశారని పిటిషనర్ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. వాదనలు విన్న హైకోర్టు పిటిషన్ ను కొట్టేస్తున్నట్టు తెలిపింది. మరోవైపు పింఛన్ దారులు సచివాలయాల వద్ద ఎండలో పడిగాపులు కాస్తున్నారు. తాగునీరు, నీడ లేక ఇబ్బంది పడుతున్నారు. రాష్ట్రంలోని పలు మండలాల్లో ఇంకా పింఛన్ పంపిణీ ప్రారంభం కాలేదు. పింఛన్లు రేపు ఇస్తామని పలు చోట్ల అధికారులు చెపుతున్నారు.